ఆమ్నాయ మందారః

సంకలనకర్తా :

శ్రీ విరజానందనాథ దీక్షానామాంచితః

శ్రీ పోతుకూచి శ్రీరామమూర్తిః



ప్రకాశకులు :

సాధన గ్రంథ మండలి, తెనాలి

(మూల్యం : రూ. 150-00

ఆమ్నాయ మందారః

సంకలనకర్తా :

శ్రీ విరజానందనాథ దీక్షానామాంచితః

శ్రీ పోతుకూచి శ్రీరామమూర్తిః



ప్రకాశకులు :

సాధన గ్రంథ మండలి, తెనాలి

 (మూల్యం : రూ. 150-00

పంచమ ముద్రణ : 2011

షష్ఠమ ముద్రణ : 2015 శ్రావణమాసం

ప్రతులకు :
సాధన గ్రంథ మండలి
సరస్వతీ నిలయం, మల్లాదివారి వీధి, డోర్ నెం. 1-35-54,
L.R.M. క్లబ్ రోడ్, ఆక్స్‌ఫర్డ్ స్కూలు ప్రక్కన,
నాజరుపేట, తెనాలి.
ఫోన్ : 08644-220857

ముద్రణ :
వాణీ ఆర్ట్ ప్రింటర్స్
గ్రాఫిక్స్ & ఆఫ్‌సెట్ ప్రింటర్స్
మార్వాడిగుడి ఎదురురోడ్, తెనాలి.
ఫోన్ : 08644-224019, సెల్ : 9440358752

విషయ సూచిక

దక్షిణామ్నాయ గురుమండలమ్

పశ్చిమామ్నాయః

పశ్చిమామ్నాయ విద్యా ప్రారంభః

ఉత్తరామ్నాయ విద్యా ప్రారంభః

షష్ఠం శ్యామలాపంచకమ్ - హృదయే

సప్తమం వారాహీపంచకమ్ - ఫాలే

అష్టమం పూర్తివిద్యాపంచకమ్ - బ్రహ్మరంధ్రే

నవమం పాదుకాపంచకమ్ - ద్వాదశాంతే





సంకలనకర్తా

శ్రీ విరజానందనాథః

శ్రీ పోతుకూచి శ్రీరామమూర్తిః

శ్రీః

ప్రాస్తావికము

నారాయణసమారంభాం వ్యాసశంకరమధ్యమాం ।
కళ్యాణానందపర్యంతాం వందే గురుపరంపరామ్ ॥

శ్రీకళ్యాణాభిదం దేవం భారతీయతిశేఖరం ।
అచార్యం దక్షిణాచార ప్రవర్తక మహం భజే ॥

మంత్రయోగో లయశ్చైవ హఠశ్చ జ్ఞానయోగతః ।
ఏక ఏవం చతుర్ధాఽయం మహాయోగోఽభిధీయతే ॥

మంత్రోఽపి జ్ఞానహీనస్తు న క్షమో మోక్షకర్మణి ।
తస్మా జ్జానం చ మంత్రం చ ముముక్షు ర్ధ్ర్ఢమభ్యసేత్ ॥

మంత్ర, లయ, హఠ, జ్ఞానయోగములను భేదముతో ఒకే మహాయోగము నాలుగు విధములుగా చెప్పబడుచున్నది. జ్ఞానహితమైన మంత్రయోగమే మోక్షకర్మయందు సమర్ధమగును. కావున, ముముక్షువు, జ్ఞానయోగ, మంత్రయోములను బాగుగా నభ్యసింపవలెను.

హఠయోగ, మంత్రయోగములను లయయోగము అంగ భూతమని ఉపాసన, భూతశుద్ధి, కుండలినీ యోగములందు గన్పట్టుచున్నది. 'ప్రథమచక్రము త్రైలోక్యమోహనమగు' నను

విషయము శ్రుత్యర్థమునకనుగుణముగా శ్రీచక్రవిద్యలో గూడ ప్రతిపాదితము.

సంవిన్మయే పరే దేవి పరామృతరసప్రియే ।
అనుజ్ఞాం త్రిపురే దేహి ఆవరణార్చనాయ మే ॥
ప్రకటాద్యాశ్చ యోగిన్యో రహస్యాన్తాః పరాపరా ।
సాన్నిధ్యం లయయోగేఽస్మిన్ ప్రకుర్వన్తు శివాజ్ఞయా ॥

అనుచు నుపక్రమించుటవలన సమస్తద్వైత ప్రపంచోపశమనము ద్వారా స్వాత్మావశేషమును భావించుటకై లయ క్రమము సంభావించుచున్నదని తెలియనగును. ప్రతిష్ఠా విషయమగుటచే సృష్టిక్రమము 'చక్రే దేవే తథా శిష్యే' అని యనుటవలన శ్రీచక్రము, దేవత, శిష్యునియందు ఈశ్వర గుణోదయనిమిత్తము విహితము.

కృతార్థులైన సిద్ధపురుషులు కొందరు శైవప్రకృతులు, మరి కొందరు వైష్ణవప్రకృతులుగ గన్పట్టుచున్నారు. శైవప్రకృతులు అంతరముగా అంతస్సత్త్వ ప్రధానులు, బాహిరముగ తమః ప్రకృతి కలవారైయుందురు. అంతస్సత్త్వ స్వభావముగల వారగుటవలన, వీరు అతినిర్మలాశయులుగా నుందురు. వైష్ణవప్రకృతులు అంతరమున తమః ప్రధానులై బాహ్యమున సత్త్వప్రకృతికలవారుగ భాసించుచుందురు.

"అసాధ్యః కస్యచిద్యోగః కస్యచి జ్జ్ఞాననిశ్చయః"

అను వాసిష్ఠీయ వచనానుసారము శైవప్రకృతులు, నిర్మలాంతఃకరణులై వేదాంతతత్త్వ విచారమార్గము నవలంబించి కృతార్థులైనట్లును, వైష్ణవప్రకృతులు అంతఃకరణ జాడ్యమువలన

యోగమార్గ మనవలంబించి క్రమముగ జ్ఞానము ద్వారా ముక్తులైనట్లును తెలియుచున్నది. జ్ఞానము 'అజ్ఞాన నివర్తక' మను శ్రీపద్మపాదాచార్యవచనము వలన పై విషయము సుస్పష్టమగును.

సూతసంహిత యీ విషయమును ఈ రీతిగ వివరించుచున్నది.

"అస్తి రుద్రస్య విప్రేంద్రా అన్తస్సత్త్వం బహిస్తమః ।
విష్ణో రన్తస్తమ స్సత్త్వం బహిరస్తి రజోగుణః ।
అన్తర్బహిశ్చ విప్రేన్ద్రా అస్తి తస్య ప్రజాపతేః ॥"

అంతస్సత్త్వము రుద్రునకు ఆత్మభూతము; తమస్సు సంహార నిమిత్తము, బాహ్యమందేయుండును. తమస్సు విష్ణువునకు శరీర భూతము; సత్త్వము, జగత్పాలనార్థము బయటనే యుండును. జగత్సర్జనకర్తయగు బ్రహ్మ అంతరముగా రజోగుణాత్మకుడని గ్రహింపవలయును.

"సతిషు యుక్తి ష్వేతాసు హఠా న్నియమయన్తియే ।
చేత స్తే దీప ముత్సృజ్య వినిఘ్న న్తితమోఽఞ్జనైః "

అను వసిష్ఠవచనము వలన, హఠయోగులు మిగిలిన ఉపాయములను వదలి - హఠయోగముచే మనోనిరోధము చేయుదురనియు, వారు దీపమును వదలి తమస్సు అనే అంజనము చేత చేతో నిరోధము చేయుదురనియు తెలియుచున్నది.

తమోబాహుళ్యముగలవాడు తమః ప్రధానము, ప్రాణాయామాది లక్షణోపేతమునగు హఠయోగము నవలంబించును. మరియు, హఠయోగముచే సాధింపబడు శక్తి చాల నాదికము

మంత్రయోగమువలన భావనాదార్ఢ్యము కలిగినంతనే సిద్ధించునని యుపాసకలోకమున ప్రసిద్ధి కన్పట్టుచున్నది. మనోనిరోధము కలిగినంతనే ప్రాణనిరోధము ప్రాణస్పందనము నిరుద్ధమయినంతనే మనోనిరోధము వెంటనే కలుగును. 'ప్రాణబంధనం హి సౌమ్య మనః' అను శ్రుతివచనానుసారము ప్రాణము క్రియాశక్తి ప్రధాన మగుటవలన, మనశ్చలక్రియకు గూడ తదేకాయత్తత్వము ఉపపన్న మగునని స్పష్టమగును.

"యః ప్రాణపవనస్పన్ద శ్చిత్తస్పన్ద స్సఏవ హి"

అనుచు వాసిష్ఠియ వచనము 'ప్రాణవాయుస్పందమే చిత్తస్పంద' మని చెప్పుచున్నది.

ఇక జ్ఞానయోగమును గురించి విచారింతము.

"జ్ఞానయోగస్తు శ్రవణ మనన నిదిధ్యాసనరూపః ।
ప్రాధాన్యం మననా దస్మి న్నిధ్యాసనతోఽపి చ ।
ఉత్పత్తావన్త రంగం హి జ్ఞానస్య శ్రవణం స్మృతమ్ ॥"

శ్రవణమనగా, వేదాంత మహావాక్య విచారము. ప్రధానమైన దగుటవలన శ్రవణమునకు అంగిత్వము చెప్పనగును. అసంభావనా, విపరీతభావనారూపమైన ప్రతిబంధ సామగ్రిని పోగొట్టున వగుటవలన మనన, నిదిధ్యాసనములకు అంగత్వము చెప్పుట యుపపన్నము. కావుననే, శ్రవణ, మనన, నిదిధ్యాసనములు మూటికి సముచ్చయముగా అపకృదనుష్ఠానము విహితమైయున్నది. అదే రీతిగా, అన్యోన్యాశ్రితము, మంత్రజ్ఞానసంజ్ఞకమునయిన యోగ ద్వయ మనుష్ఠేయమని గ్రహింపనగును.

ఉపాసన ఆఱు విధములు

మంత్రయోగము ఉపాసనాలభ్యము, అందువలన శాస్త్రకారులు అధికారభేదముచే వివిధోపాసనారీతులను నిబంధించి యున్నారు. అధికారి తారతమ్యమునుబట్టి ఉపాసకులు తత్తదుచితములైన ఉపాసనారీతులను ఆశ్రయింపనగును.

'ప్రతీకోపాసనము, అహంగ్రహోపాసనము' అని, ఉపాసనము ద్వివిధము. ప్రతీకోపాసనము మరల, 'సంపదుపాసన, ఆరోపో పాసన, సంవర్గోపాసన, అధ్యాసోపాసనయను, భేదముతో చతుర్విధముగ విభక్తమైయున్నది. అహంగ్రహోపాసనము సగుణ నిర్గుణ భేదముతో ద్వివిధము. ఈ రీతిగ, ఉపాసనము షడ్విధమని తెలియనగును.

ఉపాసనాషాడ్విధ్యము శివగీతలో నీ విధముగ ప్రపంచ చితమైనది.

"ఉపాసనావిధయ స్తత్ర చతర్వాః పరికీర్తితాః ।
సంపాదారోప సంవర్గాధ్యాసా ఇతి మనీషిభిః ॥
అల్పస్య చాధికత్వేన గుణయోగాద్విచి న్తనం ।
అనన్తం వై మన ఇతి సంపద్విధి రుదీరితః ॥
విధావారోప్య యోపాసా సాఽఽరోపః పరికీర్తితః ।
యద్వదోంకార ముద్గీథ ముపాసీతేత్యుదాహృతః ॥
ఆరోపో బుద్ధిపూర్వేణ య ఉపాసావిధిశ్చ సః ।
యోషిత్యగ్నిమతి ర్యత్తదధ్యాస స్స ఉదాహృతః ॥

క్రియాయోగేన చోపాసావిధి స్సంవర్గ ఉచ్యతే ।
సంవర్తనాయః ప్రళయే భూతాన్యేకోఽవసీదతి ॥
సంపదాదిషు బాహ్యేషు దృఢబుద్ధి రుపాసనం ।
కర్మకాలే తదంగేషు దృష్టిమాత్ర ముపాసనమ్ ॥
ఉపసంగమ్య బుద్ధ్యా యదాసనం దేవతాత్మనా ।
తదుపాసన మన్తప్స్యాత్తద్వహి స్సంవృదాదయః ॥
జ్ఞానాంతరానంతరిత సజాతిజ్ఞానసంతతేః ।
సంపన్న దేవతాత్మత్వ ముపాసన ముదీరితమ్ ॥"

అనాత్మవస్తువులైన ప్రతీకలు, దేవతాదృష్టితో సంస్కరించి ఉపాసించదగినవి, అల్పము, ఏకమునైన మనస్సును నానావిధవృత్తి రూప గుణయోగము వలన అధికముగా అనేకముగా చింతనము- 'అనన్తం వై మనః అనన్తా వై దేవాః' ఇత్యాదిరూపముతో చింతనము చేయుట సంపదుపాసనా బోధక విధియని గ్రహించవలెను. అధిష్ఠానము నందు గుణముల నారోపించి చేయబడు ఉపాసనము ఆరోపో పాసనమని కీర్తింపబడినది. 'ఓంకార ముద్గీథ ముపాసీత' అను రీతిగ శాస్త్రాదులందు ఆరోపోపాసన ముదాహృతము. బుద్ధి పూర్వకమైన ఆరోపమే అధ్యాసోపాసనమని చెప్పబడును. 'యోషి త్యగ్ని మతిః-స్త్రీయందగ్నిబుద్ధి, దీని కుదాహరణము. సంవర్గనామక వాయువుతో గూడ ప్రాణవాయువునందు ఐక్యరూప క్రియాయోగమే సంవర్గోపాసన మనబడును. 'సంహరణాత్ సంహననాత్ స్వాత్మ భావాత్ వాయుః సంవర్గః' అని ఆచార్యపాదులు సంవర్గవాయు నిర్వచనము చెప్పిరి. ప్రలయకాలమందు ఆ సంవర్గవాయువు ఒక్కటే

పంచభూతములను నాశమొందించును. ఈ రీతిగ చతుర్విధములైన ఉపాసలయందు ఉదాహరణములుగ ఉపన్యస్తము లైనవి. ఆరోప్యప్రధానము సంపదుపాసన మనియు, అధిష్ఠాన ప్రధానము అధ్యాసోపాసనమనియు అధ్యాస, సంపదుపాసనల భేదమును తెలియనగును. ఆరోపమనగా, కర్మాంగము; ప్రతిమ యందు ప్రతీకభూతమైన అంగావబద్ధోపాసనమని తెలియవలెను. అంగావబద్ధోపాసనము అధ్యాసయందు అంతర్భూతమైనను, రెంటికి ఈషద్భేదము కలదు. దేవతాత్మబుద్ధితో, దేవతాస్వరూప బుద్ధితో ఆత్మను వశమొనర్చుకొని ఉండుటయే అంతరుపాసన మనబడును. పూర్వవర్ణిత సంపదాద్యుపాసనలు బహిరుపాసన లనియే పండిత మతమని గ్రహింపవలెను. దేవతకు, తనకు అభేద రూపమున విజాతీయ జ్ఞానానంతరితము అనగా, స్వవిషయాతిరిక్త విషయమునకు విషయమైన విజాతీయజ్ఞానము చేత వ్యవధాన రహితము అయిన సజాతీయజ్ఞానసంతతి యందుండుటయే అంతరంగోపాసనమని విద్వద్వ్యవహారము. సంపదాద్యుపాసనల యందు దృఢ బుద్ధి కలిగియుండుట బాహ్యోపాసనమని తెలియ నగును. సంపద ధ్యాసవిశిష్ట క్రియాయోగ నిమిత్తరూపములైన ప్రతీకోపాసనలు సమన్వయాధికరణ భాష్యమున శ్రీ శంకర భగవత్పాదులచే సమ్యగ్వ్యాఖ్యాతములు. మరియు, కొన్ని బ్రహ్మో పాసనలు అభ్యుదయార్థములు, మరికొన్ని క్రమముక్తి నిమిత్తకములు; మరికొన్ని కర్మసమృద్ధికై ప్రవృత్తములు. కొంత ఆలంబన విషయము లగుటవలన ఆ యుపాసనలు సుసాధ్యములని తెలియుచున్నది. గుణవిశిష్టమైన ఉపాధిభేదముచేత వాటియందు భేదముండును,

సత్త్వశుద్ధికరము లగుటవలన ఆ యుపాసనలు వస్తుతత్త్వావ భాసకములు. కావున, అవి అద్వైత జ్ఞానమునకు ఉపకారము లగునని శివగీతావచనముల వలన అవగతమగుచున్నది.

"అప్రతీకాలంబనాన్నయతీతి బాదరాయణ ఉభయ
థాఽదోషా త్తత్క్రతుశ్చ"

అనుచు అప్రతీకాలంబనాధికరణమందు తత్క్రతున్యాయము చెప్పబడినది. పర్యంకవిద్య, ఉపకోశలవిద్య, పంచాగ్నివిద్య, దహర విద్యలలో బ్రహ్మలోకప్రాప్తి చెప్పబడుచున్నది కాని, మధు శాండిల్య, షోడశకళ, వైశ్వానర విద్యలయందు ఆ రీతిగ చెప్పబడుటలేదు. సమస్త కార్య బ్రహ్మవిద్యలకు అవిశేషముగ 'అనియమః సర్వాశాం' అను అనియమ న్యాయము ననుసరించి దేవయానాఖ్యగతి నిర్ధారితము. ఇట్టి ఆ యుపాసనలకు బ్రహ్మకర్తృత్వములేనందున, 'సర్వ' శబ్దమునకు ప్రతీకోపాసనాపరముగ వ్యాఖ్య చేయబడినది.

క్రతువు ఉపాసనము కార్యబ్రహ్మభావనారూపము. ఉపాసకుని యొక్క క్రతువు 'తత్క్రతు'వని చెప్పబడును. ప్రతీకోపాసకులకు బ్రహ్మక్రతువు అసంభవము. బ్రహ్మకార్యమైన ప్రతీకకు బ్రహ్మైక్యము చెప్పినచో, ప్రతీకస్వరూపమే లుప్తమగును. గోమహిషములవలె అత్యంతము భిన్నములైన ప్రతీకలకు, తదుపాసకులకు-జడా జడముల కభేదము అసంభవమగుటంజేసే ఏకత్వయోగ్యత సిద్ధింప నేరదు. ఇంతేకాదు. ప్రతీకోపాసనలలో ప్రతీకము బ్రహ్మకు విశేషణ మగుటచేత ప్రతీకోపాసకులకు ప్రతీకమే ప్రధానమైనచో వీరికి

బ్రహ్మోపాసకత్వము చెప్ప వీలులేదు. ఆ బ్రహ్మోపాసకులైన పంచాగ్న్యుపాసకులకు.

'స ఏనాన్ బ్రహ్మ గమయత్యేష దేయానః పంథాః ॥'
అను శ్రుతివచనబలమువలన బ్రహ్మలోకప్రాప్తి కలుగునుగాక. ప్రతీకోపాసకులు అర్చిరాది మార్గమున విద్యుల్లోకమును పొంది, అచటనే ఫలానుభవపర్యంతము ఉందురని తెలియనగును. కావున, ప్రతీకోపాసనలయందు అనుగ్రహము ఉండదనుట స్పష్టము.

అనుగ్రహోపాసనము గూడ, సగుణ నిర్గుణ భేదముచేత ద్వివిధము. సగుణాహంగ్రహోపాసనము గూడ అంతర్బాహ్య భేదముతో మరల ద్వివిధముగ విభక్తము. ఆదిత్య మండలాంతర్గతయు, హిరణ్మయస్వరూపిణియునగు పరదేవత యొక్క స్వరూపము ఈ విధముగా భావనీయము.

"సూర్యమండలమధ్యస్థాం దేవీం త్రిపురసున్దరీం ।
పాశాంకుశ ధనుర్బాణహస్తాం ధ్యాయేత్సుసాధకః ॥"

సాధకోత్తముడు, ఆదిత్యమండలాంతర్వర్తిని, పాశము, అంకుశము, ధనుర్బాణములు హస్తముల ధరించిన త్రిపురసుందరి యగు పరదేవతను ధ్యానింపవలెనని భావము.

త్రిపురసుందరి యగు రాజరాజేశ్వరి శ్రీచక్రనగర సామ్రాజ్ఞి. శ్రీచక్రనగరము సమస్తబ్రహ్మాండరూపమున భావనీయమని యీ క్రింది వచనములవలన తెలియును.

"చక్రం త్రిపురసుందర్యా బ్రహ్మాండాకార మీశ్వరి ।
పంచభూతాత్మకం చైవ తన్మాత్రాత్మక మేవ చ ॥

ఇంద్రియాత్మక మేవం చ మన స్తత్త్వాత్మకం తథా ।
మాయాదితత్త్వరూపం చ తత్త్వాతీతం చ బైందవమ్ ॥
అహం దేవీ నచాన్మోస్మి బ్రహ్మైవాహం న శోకభాక్ ।
సర్వం ఖల్విదమేవాహం నాన్యదస్తి సనాతనమ్ ॥"

శ్రీ మహాత్రిపురసుందరి యొక్క శ్రీచక్రము బ్రహ్మాండాకారమున నొప్పారుచుండును. ఈ శ్రీచక్రము పంచభూత తన్మాత్రత్మకము; ఇంద్రియాత్మకము, మనస్తత్త్వాత్మకము తత్త్వాత్మకము తత్త్వాతీతము నని ఎరుంగనగును.

చ ం ద్ర వి ద్య

శివపురాణము చంద్రవిద్యాస్వరూపమును వివరించుచు షడాధారవిద్యయే చంద్రవిద్యయని చెప్పుచున్నది.

"అహ మగ్ని శిరోనిష్ఠస్త్వం సోమశిరసి స్థితా ।
అగ్నీషోమాత్మకం విశ్వ మావాభ్యాం సమధిష్ఠితమ్ ॥"

కామేశ్వరీ కామేశ్వరులు అగ్నీషోమాత్మకులు; వీరిరువురు అగ్నీషోమాత్మకమైన నిఖిల విశ్వము నధిష్ఠించియుందురని భావము. పరాదేవి సోమశీర్షమున నధివసించియుండును. కావున, చంద్ర మండలము శ్రీచక్రాభిన్న మనుచు శ్రీగౌడపాదవచనము కలదు.

"సహస్రారే పద్మే శిశిరమహసాం బింబమపరం ।
తదేవ శ్రీచక్రం సరఘుమితి తద్బైందవ మితి ॥"

సహస్రారపద్మమునందు చంద్రబింబము విరాజిల్లుచుండును. ఆ చంద్రబింబమే శ్రీచక్రమనియు, 'సరఘు' మనియు, 'బైందవ'

మనియు గ్రహింపనగును. 'ఇయం వావ సరఘా' అను తైత్తిరీయారణ్యక శ్రుతివచనానుసారము శ్రీచక్రాత్మకమైన చంద్రమండలము 'సరఘ'వలె అనగా, మధుకోశమువలె అమృతనిష్యంది యగుటవలన, 'సరఘా' శబ్దము చేత వ్యపదేశ్యము. శ్రీచక్రమునందు బైందవస్థానము ప్రధానము. త్రికోణాదిచక్రములు తదంగభూతములు, గౌణములు ప్రధానమునం దంతర్భూతములగును. 'బిందుస్థానం సుధాసింధుః' అను భైరవయామళవచనమువలన 'సుధాసింధు' శబ్దముచే బైందవస్థానమే వ్యవహృతము. శ్రీచక్రము దహరాకాశమునందనుసంధేయ మగుటవలన 'వియచ్చక్ర'మను నామాంతరముతో గూడ నొప్పారుచుండును.

ఈ విధముగా అనేక రీతులతో విభక్తమైయున్న బ్రహ్మచింతనము అధ్యాసరూపమైన ప్రతీక, బ్రహ్మోపాసనమనియే తెలియనగును. సగుణరూప మాలంబన మాత్రమే యగుటచే నది నిర్గుణమునందు పర్యవసించును. సంవాదిభ్రమన్యాయముచేత 'అహం దేవీ నచాన్యోఽస్మి' 'నేను పరాదేవతా స్వరూపుడను, అన్యుడను గాను'- అనెడి యనుభవము కలుగును.

తత్త్వమస్యాది మహావాక్యాలంబనము. ప్రత్యయా వృత్తి సాతత్యము, సుకృతపరిపాకమువలన సాధకునికి బ్రహ్మాత్మైక్యజ్ఞానముపలబ్ధమగును. సగుణోపాసనమందు ప్రమాణజన్యమగు ఆత్మసాక్షాత్కారము కలుగనేరదు; కాని, ధ్యేయతాదాత్మ్యాభిమానము కలుగును. మూలాధారాది షట్చక్రోపాసనముగూడ గుణయాగము వలన బ్రహ్మతత్త్వావగతికి హేతువగును. సంపద్రూపమైన ప్రతీకోపాసనము వలన ఏకాగ్రత దృఢమగును. కాగా, నిర్గుణాంగ్రహో

పాసనము వలన ప్రతిబంధము తొలగిపోయినంతనే, మహావాక్యాది శ్రవణమువలన అద్వయ బ్రహ్మ సాక్షాత్కారము సిద్ధించునను విషయము ఈ రీతిగ ప్రపంచితము.

"పామరాణాం వ్యవహృ తే ర్వరం కర్మాద్యనుష్ఠితిః ।
తతోఽపి సగుణోపాస్తి ర్నిర్గుణోపాసనా తతః ॥
యావద్వి జ్ఞానసామీప్యం తావచ్ఛ్రైష్ఠ్యం వివర్ధతే ।
బ్రహ్మజ్ఞానాయ తే సాక్షాన్నిర్గుణోపాసనం శనైః ॥
మూర్తిధ్యానస్య మంత్రాదేరపి కారణతా యది ।
అస్తు నామ తథాఽప్యత్ర ప్రత్యాపత్తి ర్విశిష్యతే ॥"

'పుణ్యపాకాతిశయము వలన ఉపాసనయే బ్రహ్మవిద్యగ పరిణతి చెందు'నని భారతీ తీర్థులు తమ పంచదశిలో ధ్యానదీప ప్రకరణమునందు చక్కగా ప్రతిపాదించినారు.

క్రియామయీ శ్రీవిద్యాదీక్ష

దైవము మంత్రాధీనము; తన్మంత్రము గుర్వధీనము. మంత్ర పాలితచిత్తుడగు గురువును సేవించి దీక్షితుడైనవాడే మంత్ర, తదధి దైవములను ఆత్మభూతములుగ నొనర్చుకొనగలడు. కావున, ఇట మంత్రదీక్షావిధానరీతులను పరిశీలించుట యావశ్యకము.

"దీక్షా చతుర్విధా ప్రోక్తా క్రియావత్యాది భేదతః ।
క్రియామయీ వర్ణమయీ కళాత్మా వేదమయ్యపి ॥"

క్రియామయి, వర్ణమయి, కళామయి, వేదమయి యను భేదముతో దీక్ష చతుర్విధములుగ నుండును. దేశికేంద్రులు, హోమ

కుండ, మంటపాది పూర్వకముగను, కలశాదిసముపేతముగను క్రియామయి దీక్ష ఈయనగును. లిపి, కళాన్యాసాదులచేత శిష్యుని అపరిశుద్ధ శరీరము నుపసంహృత మొనర్చి పరిశుద్ధ శరీరమును సృజింపవలయు ననెడి న్యాసదీక్షావిధానముగూడ దీనిలో నంత ర్భూతమని తెలియనగును. హోమాదికము ఎడనెడ నిర్వర్తిత మగుచుండును. శ్రీగురుమూర్తి తపోబలధ్యానాదులచేతనే శిష్య దేహమునందు మాయాదితత్త్వసంహారి మొనర్చి, స్పర్శ, వాక్, దృష్టి వేధదీక్షలతో ఆ శిష్యుని పరదేవతా రూపముగా భావించవలె ననుట చేత, ఈ దీక్షాచతుష్టయముగూడ క్రియాదీక్ష కంగభూతముగ విహితమని గ్రహించవలెను.

తంత్రాంతరవచనముల వలన గూడ నీ విషయము స్పష్టమగు చున్నది.

“స్పర్శాఖ్యా దేవి దృక్సంజ్ఞా మానసాఖ్యా మహేశ్వరి ।
క్రియాఉఉయాసాదిరహితా దేవి దీక్షా త్రిధా స్మృతా ॥

యథా పక్షీ స్వపక్షాభ్యాం శిశూన్ సంవర్ధయేచ్ఛనైః ।
స్పర్శ దీక్షాపదేశశ్చ తాదృశః కథితః ప్రియే ॥

స్వాపత్యాని యథా మత్స్యీ వీక్షణేనైవ పోషయేత్ ।
దృగ్భ్యాం దీక్షోపదేశశ్చ తాదృశః పరమేశ్వరి ॥

యథాకూర్మః స్వతనయాన్ ధ్యానమాత్రేణపోషయేత్ ।
వేధదీక్షోపదేశశ్చ మానసః స్యాత్తథావిధః ॥

శక్తిపాతానుసారేణ శిష్యోఽనుగ్రహ మర్హతి ।
యత్ర శక్తిర్న పతతి తత్ర సిద్ధి ర్న జాయతే ॥

తదా శిష్యస్య చిద్రూపే కల్పితా మోహరూపిణీ ।
మాయా దగ్ధాభవేత్ కించిత్తదా పతతి విగ్రహః ॥

దేహపాతస్తథా కంపః పరమానందహర్ష ణే ।
స్వేదో రోమాంచ ఇత్యేత చ్ఛక్తిపాతస్య లక్షణమ్ ॥

శక్తిపాతేన సంయుక్తా విద్యా వేదాన్త వాక్యజా ।
యదా యస్య తదా తస్య విముక్తి ర్నాత్ర సంశయః ॥"

స్పర్శదీక్ష, దృగ్దీక్ష, మానసాఖ్యయగు వేధదీక్ష అను భేదముతో దీక్ష త్రివిధము. పక్షి రెక్కలతో తన సంతానమును రక్షించురీతిగా, స్పర్శదీక్ష సాధకుని రక్షించును, మత్స్యము వీక్షణములతోనే తన సంతానమును పోషించును, అదే విధముగా దృగ్దీక్షాదీక్షితుడు రక్షితుడగును. కూర్మము తన సంతతిని ధ్యానమాత్రముచేతనే పోషించు చందమున మానసవేధ దీక్షోపదేశము దీక్షితుని సంరక్షించును. శక్తిపాతముద్వారా శిష్యుడు గుర్వనుగ్రహము పొందనగును. శక్తిపాతము జరగనిచో, సిద్ధి యసంభవమని తెలియవలెను. శక్తిపాతము వలన శిష్యుని చైతన్యమందు కల్పితము మోహరూపిణియునగు మాయా దగ్ధమగును. అప్పుడు శిష్యుని దేహము నేలకు వ్రాలును. దేహపాతము, కంపము, పరమానందము హర్షము, స్వేదము, రోమాంచము అనునవి శక్తిపాత లక్షణములని గ్రహింపవలెను. శక్తిపాత సమవేతము, వేదాంతవాక్యోత్థమునగు

విద్యావగతి కలిగినవానికి నిస్సంశయముగా, భవపాశవిమోచనము లభించును. శక్తిపాతమువలన జ్ఞాన ప్రతిబంధ సామగ్రిమాత్రము నశించును. అనంతరము తత్త్వమస్యాది వేదాంత వాక్యాను సంధానము వలన ప్రత్యగ్బ్రహ్మైక్య జ్ఞానము ఉపలబ్ధమగునని భావము. మఱియు గురుశిష్యుల యోగ్యతా వివరణము ఈ రీతిగ తంత్రగ్రంథములందు ప్రతిపాదితము.

"గురుశిష్యావుభౌ మోహా దపరీక్ష్య పరస్పరం ।
ఉపదేశం దదద్ గృహ్ణన్ ప్రాప్ను యాతాం పిశాచతామ్ ॥

అన్య రేణోపదేష్టారం మంత్రాస్స్యు ర్నిష్ఫలాయతః ।
దేవా స్తమేవ శంసంతి పారంపర్య ప్రవర్తకమ్ ॥

చక్రసంకేతకం మంత్ర పూజాసం కేతకం తథా ।
త్రితయం యో విజానాతి న గురుః కథితః ప్రియే ॥

శక్తిసిద్ధిం సుసిద్ధ్యర్థం పరీక్ష్య నిథివద్గురుః ।
సంప్రదాయ మవిచ్ఛిన్నం సదా కుర్యాద్గురూత్తమః ॥"

గురుశిష్యు లిరువురు మోహమువలన పరస్పరము పరీక్షించు కొనకయే, ఉపదేశమిచ్చినను, లేక పొందినను, పిశాచత్వము నొందుదురు. తాదృశగురూపదిష్టమంత్రములు నిష్ఫలములగును. సంప్రదాయ పారంపర్య ప్రవర్తకుడైన గురువును దేవతలు సైతము ప్రశంసింతురు. శ్రీచక్ర, మంత్రపూజాసంకేతములు తెలిసినవాడే గురువనబడును. ఉపదేష్టయగు నాచార్యుడు శక్తిసిద్ధికొరకై శాస్త్ర

విహితముగ శిష్యుడు పరీక్షించి, సంప్రదాయము నవిచ్ఛిన్నముగ నుండు రీతిగా నిరంతరము ప్రయత్నింపనగును.

ఈ ప్రసంగమున, శ్రీవిద్యాదీక్షా వివేచనము చేయుట యావశ్యకము.

ఆమ్నాయోపదేశము, షడాధారవిద్యోపదేశము–ఈ రెండును శ్రీవిద్యాదీక్ష యందలి విశేషములుగ పరిగణింపబడును. రుద్రయా మళ తంత్రమునందు షడామ్నాయ మంత్రవిభాగము చేయబడినది.

"శుద్ధ విద్యా చ బాలా చ ద్వాదశార్ధా మతంగినీ"

ఇత్యాది క్రమముతో అనుత్తరామ్నాయ విద్య వఱకు ముప్పది రెండు విద్యలు పరానందాది తంత్రములందుపదిష్టములైనవి. షడాధార విద్యాక్రమము ప్రధానముగా శ్రీవిద్యారణ్యపద్ధతియందు సమ్యఙ్ని రూపితము. ఈ రెండు పద్ధతులను సముచ్చీకరించి మాచే శ్రీవిద్యా దీక్షా మందారమున నందు ప్రపంచితమై యున్నది.

"వేధదీక్షా ద్విధా ప్రోక్తా తీవ్రా తీవ్రతరాపిఽ చ।
అధ్వానం షడ్విధం జ్ఞాత్వా శిష్యదేహే స్మరన్ ప్రియే ॥

కల్పయే ద్భువనం తత్త్వం కళాం వర్ణం పదం మనుం ।
షడధ్వశోధనం కృత్వా విద్యా మాధారికాం దిశేత్ ॥"

తీవ్ర, తీవ్రతర భేదములతో వేధదీక్ష ద్వివిధము, సద్గురుమూర్తి శిష్యదేహమున షడధ్వశోధనము చేసి ఆధారవిద్య నుపాసింప వలెనని భావము.

అధ్వములు వాచ్య, వాచక భేదముచేత రెండు విధములు. భువన, తత్త్వ కళాభేదముచేత వాచ్యము త్రివిధము; వర్ణ, పద, మంత్రభేదముతో వాచకము త్రివిధము, వాచ్యాంతర్గతములైన భువన, తత్త్వ, కళలనునవి మూడును అర్థరూపములు; వాచకవర్ణ, పద, మంత్రములు మూడును శబ్దరూపములని తెలియనగును.

కుండలినీ యోగము

షడాధారాది విద్యాక్రమమునందు కుండలినీశక్తికి ప్రధాన స్థానముగలదు. కుండలినీ యోగమును గురించి తంత్రసారము నందు స్పష్టముగా వివరింపబడినది.

"కుండల్యేవ భవేచ్ఛక్తి స్తాం తు సంచాలయేద్బుధః ।
స్వస్థానా దాభ్రువోర్మధ్యం శక్తిచాలన ముచ్యతే ॥

మూలాధారాదిషట్చక్రం శక్తిస్థాన ముదీరితం ।
కంఠాదుపరి మూర్ధాన్తం శాంభవస్థాన ముచ్యతే ॥

మూలాధారే ధ్వనిం శ్రుత్వా ప్రబుద్ధా శక్తికుండలీ ।
జ్వలత్పావకసంకాశా సూక్ష్మ తేజస్స్వరూపిణీ ॥

శక్తి, కుండలినీ నామ బిసతంతునిభా శుభా ।
సా చ విద్యుల్లతాకారా బ్రహ్మద్వారం మనోమయమ్ ॥

ముఖేనాచ్ఛాద్య తద్ద్వారం ప్రసుప్తా పరమేశ్వరీ ।
సార్ధ త్రివలయాకారా గ్రంథిత్రయవిభేదినీ ॥

పృథ్వ్యాప్య చక్రద్వితయం రుద్రగ్రంథీపదోదితం ।
వహ్ని సూర్యమయం చక్రద్వయం తేజోమయంమహత్ ॥

విష్ణుగ్రంధిపదేనోక్తం తైజసం సర్వసిద్ధిదం ।
వాయ్వాకాశద్వయీరూపం చక్రద్వితయ ముత్తమమ్ ॥

బ్రహ్మగ్రంథిపదేనోక్తం మంగళాయతనం మహత్ ।
రుద్రగ్రంథిం తతో భిత్వా విష్ణుగ్రంథిం భినత్త్యతః ॥

బ్రహ్మగ్రంథిం చ భిత్త్వైవ కమలాని భినత్తిషట్ ।
సహస్రకమలే శక్తిః శివేన సహ మోద తే ॥"

మూలాధారాది షడాధారచక్రములందు తాదాత్మ్యభావాపన్న మైయున్న ఆరవదైన మనస్సు, భూతపంచకమే. ఇది గ్రంథిత్రయము. గ్రంథిభేదన మనుటచేత పంచకోశ విద్యయందువలె తత్తత్ తాదాత్మ్యాభిమానత్యాగము ఇట వివక్షితము. కుండలినీశక్తి గ్రంథి భేదన పురస్సరముగా తనచే కల్పితమైన భేదప్రపంచమును గ్రసించి, నిర్విశేష బ్రహ్మవిద్యారూపమును పొందును; తుదకు తాను సైతము నిష్ప్రతియోగికమైన బ్రహ్మమాత్రమున పర్యవసన్నమగునని కుండలినీ యోగపరముగా గ్రహింపనగును.

సాధకునకు గ్రంథిత్రయవిజ్ఞానము కలిగినగాని, తద్భేదనము సాధ్యముకాదు. కావున, గ్రంథిత్రయ పరిశీలనము చేయుట యావశ్యకము. మూలాధార, స్వాధిష్ఠాన చక్రద్వయము ఒక ఖండము, మణిపూర, అనాహతసంజ్ఞలుగల చక్రద్వయము మఱియొక ఖండము. విశుద్ధి, ఆజ్ఞాచక్రములు రెండును ఒక ఖండమని తెలియ నగును. ప్రథమఖండముపైనగల అగ్నిస్థానము రుద్రగ్రంథియని చెప్పబడును. ద్వితీయఖండముపై భాగములోగల సూర్యస్థానము విష్ణుగ్రంథియను నామముతో వివక్షితము; తృతీయఖండో పరిస్థితమై

యున్న సోమస్థానము బ్రహ్మగ్రంథినామముతో నభిహితము, మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూర, అనాహత, విశుద్ధి, ఆజ్ఞా చక్రాత్మకమైన శరీరము – శ్రీచక్రము ఖండత్రయాత్మకముగ భావనీయము, బింద్వాదినవక మందలి ఒక్కొక్క త్రయమునకు క్రమముగ, సోమసూర్యానలాత్మకత్వము చెప్పబడును. శ్రీవిద్యాను సంధానములో కూట త్రయమధ్యస్థితమైన హృల్లేఖాత్రయమే గ్రంథి త్రయమని భావనీయము.

సృష్టి, స్థితి, సంహారచక్రములు ఈ విధముగా భావనీయము లని క్రింది వచనముల వలన నవగతమగును.

"సృష్టిః స్యా న్న వయోన్యాది పృథ్వ్యన్తంసంహృతిః పునః ।
పృథ్వ్యాది నవయోన్యన్తమితి శాస్త్రస్య నిశ్చయః ॥
తతః సృష్టిమహాచక్రం తృతీయన్తు హుతాశనః ।
మ ధ్యే స్థితం ద్వితీయం తు సంహారః ప్రథమం చ యత్ ॥"

బిందు, త్రికోణ, వసుకోణాత్మకమైన చక్రత్రయము 'సంహార చక్ర' మని చెప్పబడును. దశారద్వయము మన్వస్రరూప చక్ర త్రయమును 'స్థితిచక్ర' మని యందురు. పద్మద్వయము, భూగృహా త్మకమైన చక్రత్రయము సృష్టిచక్రనామముతో వ్యవహృతము. ఈ చక్రత్రయమందు మరల త్రివిధమైన అవాంతరవిభాగముగలదు. భూగృహమున సృష్టిసృష్టి, షోడశారమునందు సృష్టిస్థితి, అష్టారమున సృష్టి సంహారము, మన్వస్రమందు స్థితి సృష్టి, బహిర్ద శారమందు స్థితి స్థితి, అంతర్దశారమందు స్థితిసంహారము, వసు కోణమున సంహారసృష్టి, త్ర్యస్రమునందు సంహారస్థితి, బిందువు నందు

సంహారసంహారము–ఈ రీతిగ సృష్టి, స్థితి, సంహారాత్మక చక్రత్రయమునందు భావనీయము. వీటిని సోమసూర్యానలాత్మకములని చెప్పనగును.

శ్రీ చక్రము నవధా విభక్తమైయున్నట్లు ఈ క్రింది వచనముల వలన స్పష్టమగును.

"త్రైలోక్యమోహనం చక్రం సర్వాశాపరిపూరకం ।
సర్వసంక్షోభణం గౌరి సర్వసౌభాగ్యదాయకమ్ ॥

సర్వార్థసాధకం చక్రం సర్వరక్షాకరం పరం ।
సర్వరోగహరం దేవీ సర్వసిద్ధిమయం తథా ॥

సర్వానందమయం చాపి నవమం శ్రుణు సుందరి ।
అత్ర పూజ్యా మహాదేవీ మహాత్రిపురసుందరీ ॥

శరీరమును నవచక్రాత్మకమైన శ్రీచక్రముగా భావింపనగును. ఈ చక్రనవకము యొక్క విశేషము నొకింత యాలోచింతము.

౧. త్రైలోక్య మోహనచక్రము :-

లోక్యత ఇతి లోకః–అనగా ప్రకాశించునది కావున, లోకము లోక్యతే అనేనేతి లోకః–అనగా, దీనిచే ప్రకాశితమగును గాన లోకము. 'లోకయతీతి లోకః'–అనగా ప్రకాశింపచేయును గనుక లోకము. ఈ విధముగా కర్మ, కరణ, కర్తృవ్యుత్పత్తిచేత మేయ, మాన, మాతృకల భావమే త్రైలోక్యము. అద్వైతజ్ఞానోత్పాదనము ద్వారా త్రైలోక్యమును తిరోహిత మొనర్చునది గనుక ఈ చక్రము త్రైలోక్యమోహన మనబడును.

౨. సర్వాశాపరిపూరకచక్రము :-

అసంతుష్టునకు పదార్థాంతరేచ్ఛయే ఆశ. నిత్యపరిపూర్ణ తృప్తి లక్షణలక్షితుడైన పరమశివుని సామరస్య ప్రతిపాదనముద్వారా సకలేచ్ఛలను పూరించునది గాన, దీనిని సర్వాశాపరిపూరకమని చెప్పుదురు.

౩. సర్వసంక్షోభణచక్రము :-

పృథివ్యాది శివాంతము సమస్తమునకు, పైపైకి తత్త్వక్రమమున సంక్షోభకారకము, భేదప్రపంచ లయరూపమునగుటవలన ఇది 'సర్వసంక్షోభణ' నామముతో అన్వర్థము.

౪. సర్వసౌభాగ్యదాయకచక్రము :-

సర్వస్పృహణీయము, పరమప్రేమాస్పదమునగు పరమ శివైక్యమును ప్రతిపాదించున దగుటచేత ఈ చక్రము 'సర్వసౌభాగ్య చక్ర' మను నామముతో ప్రచలితమైయున్నది.

౫. సర్వార్థసాధకచక్రము :-

నిఖిల వైదిక, తాంత్రిక కర్మలకు ప్రయోజనభూతమైన పరమ శివప్రాప్తిని సాధించునదిగాన, దీనికి సర్వార్థసాధకమని నామము ప్రసిద్ధము.

౬. సర్వరక్షాకరచక్రము :-

ప్రతికూల పదార్థోపరమణమే రక్షణము. షట్ త్రింశత్ తత్త్వాత్మకమైన దంతయు సాధకునికి ప్రతికూల మనియే భావించ

వలెను. షట్త్రింశత్తత్త్వాత్మకమైన యీ ప్రపంచము నుండి 'శివోఽహం' నేను పరదేవతా స్వరూపుడను, అను భావనాలక్షితమైన రక్షణమును చేయునదిగాన, ఇది 'సర్వరక్షాకరచక్ర'మను నామమున బరగును.

౭. సర్వరోగహరచక్రము :-

భేదము లక్షణముగా గలదియు, షట్త్రింశత్తత్త్వాత్మకమునయిన దంతయు 'రోగ' శబ్దముచే నభిహితము. అభేదప్రతీతిద్వారా భేద లక్షణమును హరించునది గాన ఇది 'సర్వరోగహరచక్రము'.

౮. సర్వసిద్ధిమయచక్రము :-

త్రికోణము సృష్టి, స్థితి, సంహారహేతువగుటవలన, సర్వసిద్ధి చక్రము సృష్టి, స్థితి, సంహారాత్మకమని తెలియనగును.

౯. సర్వానందమయచక్రము :-

శివశక్త్యాత్మికము, ప్రకాశ, విమర్శసామరస్యస్వరూపము నగుటవలన, ఇది సర్వానంద మయచక్రమను నామముతో విరాజిల్లుచుండును. ఇట, సర్వప్రవృత్తినిమిత్తము భేదము లేకపోవుట వలన, అద్వయభావమున విశ్రాంతియే పరమార్థమని గ్రహింప నగును.

దేశకాలాదులచే నపరిచ్ఛిన్న యగుటచే పరాదేవి 'మహాదేవి' పదముచే వివక్షిత యగును. నిరంతర ద్యోతనార్థము, విమర్శ రూపిణియునగు మహాదేవి తురీయరూప యగుటవలన, ఆవరణ రహితము, మహాచిద్రూపిణియునగు త్రిపురయే ఆపరాదేవి. ఆ త్రిపురరూపిణి స్వాత్మతయా స్ప ృహణీయురాలగుటచేత, అతి

సుందరి. ద్యోతనార్థ (ప్రకాశార్థ), విమర్శాఖ్యయునగు ఆ పరాదేవియే శ్రీమహాత్రిపురసుందరి యని గ్రహింపనగును. ఏవం విధమైన స్వసంవిద్రూపిణియగు దేవతయే పర, అపర, పరాపరరూపమున భావనీయ, పూజనీయ యని తెలియనగును.

శ్రీచక్రము మేరురూపము

శ్రీ మహాత్రిపురసుందరి శ్రీచక్రనగరసామ్రాజ్ఞి, తాదృశమైన శ్రీచక్రము మేరురూపమని జ్ఞానార్ణవమునందు వివరింపబడినది.

"భూమిశ్చంద్రః శివో మాయాశక్తిః కృష్ణాధ్వమాదవే ।
అర్ధచంద్రశ్చ బిందుశ్చ నవార్ణో మేరు రుచ్యతే ॥

శ్రీచక్రమపి దేవేశి మేరురూపం న సంశయః ।
లకారః పృథివీబీజం తేన భూబింబ ముచ్యతే ॥

సకార శ్చంద్రమా భద్రే కళాషోడశ కాత్మకం ।
తస్మాత్షోడశపత్రం తు హకారః శివ ఉచ్యతే ॥

అష్టమూర్తిః సదాభద్రే తస్మాద్వ సుదళం భవేత్ ।
ఈకారస్తు మహామాయా భువనాని చతుర్దశ ॥

పాలయన్తీ పరా తస్మాచ్చక్రకోణం చతుర్దశ ।
శక్తి రేకాదశస్థానే స్థిత్వా సూతే జగత్త్రయమ్ ॥

విశ్వయోనిరితి ఖ్యాతా సా విష్టుర్దశ రూపకం ।
రకారాత్పరమేశాని చక్రం వ్యాప్య విజృంభతే ॥

దశకోణకరీ యస్మా ద్రకారో జ్యోతి రవ్యయః ।
కళాదశాన్వితో వహ్నిర్దశకోణప్రవర్తకః ॥

కకారో మదనో దేవి శివశ్చాష్టస్వరూపకః ॥
యోనివశ్యం తదా చక్రే వసుయోన్యంకితం భవేత్ ॥

అర్ధమాత్రా గుణాన్ సూతే నాదరూపా యతస్తతః ।
త్రికోణరూపా యోనిస్తు బిందునా బైందవం భవేత్ ॥

కామేశ్వరస్వరూపం తు విశ్వాకారస్వరూపకం ।
శ్రీచక్రం తు వరారోహే శ్రీవిద్యావర్ణ సంభవమ్ ॥"

శ్రీచక్రము మేరురూప మని, పరాదేవి 'మాతృకా వర్ణలిప్తాంగి' యను నామముతో విలసిల్లచున్న దగుటచేత, తన్నగరమైన శ్రీచక్రము శ్రీవిద్యావర్ణ సంభవమని స్పష్టమగును. ఈ విశ్వ మంతయు శబ్దప్రభవమని, శ్రీబాదరాయణులు 'శబ్ద ఇతి చేన్నాతః ప్రభవా త్ప్రత్యక్షానుమానాభ్యామ్' అను సూత్రములో జగత్తునకు శబ్దప్రభవత్వము శ్రుతిస్మృతుల వలన సిద్ధించుచున్నదని ఘంటా పథముగా చెప్పిరి. జగత్స్రష్టయగు ప్రజాపతి మనసున మొదట వైదికశబ్దములు ప్రాదుర్భవించినవి. అనంతరము తదనుగతములైన అర్థమును సృజించెననియు విదితమగుచున్నది. శ్రుతియు.

'స భూరితి వ్యాహరన్ స భూమి మసృజత'

ఇత్యాది భూరాదిశబ్దములనుండియే ప్రజాపతిభూరాది లోకములను సృజించెనని చెప్పుచున్నది, యని శ్రీ శంకరభగవ త్పాదులు తత్సూత్రభాష్యమున నిపుణతరముగా ప్రతిపాదించిరి. ఈ విషయము మనుస్మృతివలనగూడ స్పష్టమగును.

"నామరూపే చ భూతానాం కర్మణాం చ ప్రవర్తనం ।
వేదశబ్దేభ్య ఏవాదౌ నిర్మమే స మహేశ్వరః ॥"

శ్రీవిద్యాదీక్షా భేదము

శ్రీవిద్యాదీక్ష, బాలాది శ్రీపాదుకాంతము ద్వాదశవిధములుగా నున్నట్లు స్వతంత్రతంత్రమందలి క్రింది వచనములవలన నవగత మగును.

"దీక్షాభేద మథో వక్ష్యే బాలా ప్రథమతో మతా ।
ద్వితీయా పంచదశ్యుక్తా చతురామ్నాయజా పరా ॥
పంచామ్నాయా చతుర్థీస్యాత్ షోడశ్యన్తాతు పంచమీ ।
షష్ఠీచరణవిద్యాన్తా సప్తమీ వాసన్తాన్తికా ॥
రహస్యాన్తా చాష్టమీ స్యా న్నవమీ షోడశీ పరా ।
షడ్దర్శనాన్తా దశమీ మహావాక్యా న్తిమాతతః ॥
ద్వాదశీ శ్రీపాదుకాన్తా న్యూనం తత్పూర్వ ముచ్యతే ।

న్యా స దీ క్షా

శ్రీవిద్యాదీక్షలో న్యాసదీక్షకు ఒక విశిష్టస్థానమున్నది, అందుచే నిట న్యాసదీక్షావిశేషమును గూడ పరిశీలించుట యుచితము.

దేవతాశరీరముసామాన్య, విశేషరూపమున ద్వివిధము. సాధకుని శరీరమునందు, న్యాసము దేవతాసాన్నిధ్యమును కలిగించును. దేవతాదేహము సమష్టి వ్యష్ట్యాత్మకమైనను, సాధకుని

శరీరముమాత్రము సమష్ట్యాత్మకముకాదు. తదర్థమై దేవతాసంవిధాన మనుసంధేయమని గ్రహింపనగును. అను సంధానమనగా మంత్రాధి దైవముయొక్క స్థూలరూపమునుండి స్వరూపావస్థితిపర్యంతము మననరూపమని ఎరుంగననగును. ఈ సంవిధానము తాదాత్మ్య పర్యవసన్నము. ఈ న్యాసము స్వతంత్రము, జపాంగభూతమని ద్వివిధముగ నుండును. కేవలన్యాసజప పరాయణులైనవారు లోకమున గలరనుచు దేవీభాగవతము చెప్పుచున్నది.

"అభవంశ్చ సురా స్సర్వే పురశ్చరణకర్మిణః ।
కేచిత్సూక్తపరాః కేచిన్నామపారాయణోత్సుకాః ॥

మంత్రపారాయణపరాః కేచిత్ కృచ్ఛ్రాధికారిణః ।
అంతర్యాగపరాః కేచిత్ కేచిన్న్యాసపరాయణాః ॥"

పురశ్చరణము చేయువారిలో కొందరు సూక్తపారాయణము చేయువారైతే, మఱికొందరు నామపారాయణమందు ఉత్కంఠ గలవారు; కొందరు మంత్రపారాయణపరులైతే, కొందరు కృచ్ఛ్ర చాంద్రాయణాది వ్రతనిష్ఠులు; కొందరు సాధకులు అంతర్యాగ నిష్ఠులయిన, మఱికొందరు న్యాసపారాయణపరులై యుందురని భావము. కావున, జపాంగభూతమైన న్యాసమేగాక, స్వతంత్రన్యాస జపము చేయు సంప్రదాయముగూడ ప్రసిద్ధమై యున్నట్లు విదిత మగుచున్నది.

సంహారన్యాసము, సృష్టిన్యాసము, స్థితిన్యాసమని, న్యాసము త్రివిధము. ఈశ్వరభిన్నగుణసంహారము ద్వారా, సాధకశరీరమున దేవతాశరీరధర్మము నారూఢము చేయుటకై ఈ సంహారన్యాసము

విధింపబడుచున్నది. ఈశ్వరగుణోదయార్థము సృష్టిన్యాసము, ఈశ్వరగుణావస్థితి నిమిత్తము స్థితి న్యాసము విహితములని తెలియ నగును. ఈశ్వరగుణోదయార్థమైనను, సాధక శరీరమునందు ఈశ్వరోదయార్థమని తెలియవలయును. సావధికమగుటవలన, సంహారన్యాసము ఆత్మయందే యని భావించవలయును. 'ఆత్మా హి బ్రహ్మ'-ఆత్మయే బ్రహ్మ యనుటవలన నిరంతరము విద్య మానమైయున్న ఆత్మ ప్రత్యాఖ్యేయము చేయబడునదిగాదు.

శ్రీవిద్యాదీక్షావిధానమందు తత్ర తత్రహోమాదికముగూడ ననుష్ఠీయమాన మని పూర్వము చెప్పబడినది. ఈ యంశము భగవత్పాదులు ప్రపంచసారమునందు ఈ రీతిగ వివరించిరి.

"సందీక్షితో విమలధీ ర్గురుణాఽనుశిష్టో ।
లక్షం న్యసేత్సునియతః ప్రజపేచ్చ తావత్ ॥
అన్తేఽయుతం ప్రతిహునే న్మధురత్రయాక్తైః ।
శుద్ధై స్తిలైరపి యజే ద్దినశోఽక్షరేశీమ్ ॥"

ఇది స్వతంత్రన్యాస విషయసంబంధి. ఒకమారు న్యాసము చేసి, ఏకవారము జపించవలయునను విధివచనమునకు, లక్ష మార్లు న్యాసము చేసి లక్షసంఖ్యాక జపము చేయవలయునని భావము. అంతమున, అయుతహోమము చేయవలయును. జపాంగ భూతమైన న్యాసవిషయమును హోమము యుక్తముగాదు. ఏవం విధమైన విధివచనము కన్పించకపోవుట చేతను, శాస్త్రవిహితముగ అనుష్ఠించుట సముచితమగుట వలనను జపాంగన్యాస విషయములో హోమ మయుక్తమని గ్రహింపవలయును. స్వతంత్రన్యాసాను

ష్ఠానము నందు మొదట న్యాసము తదనంతరము జపము, అటు పిమ్మట పురశ్చరణాంతమునందు దశాంశహోమ మను క్రమము ఆదరణీయమని భావము.

హోమము ప్రసక్తమైనప్పుడు ఏ యే ద్రవ్యములు ఏ యే రీతిగ హవనీయములను విషయమును పర్యాలోచించుట యుచితము. యుగపత్తుగ బహుద్రవ్యహోమ నిషేధము చేయుచు శారదాతిలకవ్యాఖ్య యీ విధముగా వివరించినది.

"ఒక్కొక్క ద్రవ్యము హోతవ్యము; కొందరు అష్ట ద్రవ్య మేళనము చెప్పుదురు; అహుతి ప్రమాణ విషయమున సందేహ ముత్పన్న మగునుగాన, అది యుక్తముగాదు; విశిష్ట ద్రవ్యము ద్రవ్యాన్తర మగుటవలన అష్టద్రవ్యహోమము చేయుట యసంభవము.

'నైవ వ్రీహిభి రిష్టం స్యా ద్యవైర్నచ యథాశ్రుతం మిశ్రై రిజ్యేత చేత్' అనియు 'మిశ్రాణాం విధ్యదర్శనాత్' అనియు భట్టపాదులచే చెప్పబడినది. అయినచో, త్రిమధురమేళనము గూడ చేయరాదు గదా ! అనిన, అట్లు కాదు.

'సర్వం త్రిమధురోపేతం హోమద్రవ్య ముదాహృతమ్' అను వచనము వలన. ఆ త్రిమధురసంమేళనము, పశుపురోడాశాది అవదానములకు ఉపస్తార, ప్రత్యుపస్తార, ఆజ్యసంమేళనము వలె అవిరుద్ధమగుటవలన, యుక్తమేయని గ్రహింపవలయును.

'అష్టద్రవ్యై స్త్రిమధ్యు క్తైర్జుహుయాచ్చ పృథక్ పృథక్' అని గణేశ్వర విమర్శిని యందు స్పష్టము గావింపబడినది. ఈ విధముగ

అనేక స్థలములలో, రాఘవభట్టుచేత స్వీయ వ్యాఖ్యానమునందు యుగపత్తుగ, అనేక ద్రవ్యహోమ నిషేధము, క్రమముగా, ఒక్కొక్క ద్రవ్యహోమము బహుధా ప్రపంచితమై కన్పట్టుచున్నది.

"సహస్రం శతమర్ధం వాఽప్యష్టావింశతిరేవ వా ।
సాజ్యం హుత్వా ప్రతిద్రవ్యం ద్రవ్యాన్తే వ్యాహృతీర్హునేత్ ॥"

సహస్రముగాని, శతముగాని, తదర్ధముగాని, ఇరువది యెనిమిది గాని, ప్రతి ద్రవ్యమును ఆజ్యసహితముగా హోమముచేసి, ద్రవ్యాంతము నందు వ్యాహృతులతో హోమము చేయవలయును అని కామిక కారణాగమములందును గన్పట్టుచున్నది. కావున, ఇప్పుడు ప్రచలితమైయున్న చతుర్విధ ద్రవ్యహోమము అంధానుకరణ మనియే ప్రతీయమానమగుచున్నది.

ఏకాశీతిన్యాసగణన

తంత్రసారమందు ఏకాశీతి న్యాసము లీరీతిగ గన్పట్టుచున్నవి.

ప్రథమగణన్యాసాః :-

"అథ న్యాసాన్ ప్రవక్ష్యామి తాలేకాశీతిసంజ్ఞకాన్ ।
దేవతాభావసిద్ధ్యర్థం సాధకానాం చ మంత్రిణామ్ ॥

ప్రథమో మాతృకాన్యాసః కళాన్యాసద్వయం తతః ।
మూర్తిన్యాసౌ తతః ప్రోక్తౌ షష్ఠో న్యాస స్తతః పరమ్ ॥

ప్రపంచయాగన్యాసాభ్యో యోగపీఠాభిధ స్తతః ।
తత్త్వన్యాసోఽపి త్రివిధో లఘుషోఢా చ షడ్విధః ॥

ద్వావింశత్యవయవకః శ్రీచక్రన్యాస ఈరితః ।
చక్రేశ్వర్యాఖ్య న్యాసశ్చ న్యాసా ఆదిగణోదితాః ॥"

ద్వితీయగణన్యాసాః :-

"అథ గణే ద్వితీయకే న్యాసాంశ్చైవం శ్రుణు ప్రియే ।
కామరత్యాభిధో న్యాస స్తతః కామకళాభిధః ॥

చక్రేశ్వర్యాఖ్యన్యాసశ్చ శక్తిన్యాస స్తతః ప్రియే ।
శృంఖలాన్యాస ఇత్యుక్త శ్చతు స్తత్త్వాభిధ స్తతః ॥

మూలవిద్యాభిధో న్యాసః కరశుద్ధి స్తతః పరం ।
చతురాసనాఖ్యన్యాసో న్యాసశ్చాథ నవాసనః ॥

షడంగన్యాస ఇత్యుక్తః మూలార్ణన్యాససంజ్ఞకః ।
కూటన్యాసః శతస్థానన్యాసః కుంకుమనామకః ॥

నవమోన్యాఖ్యన్యాసశ్చ మహాషోఢా షడంగకః ।
న్యాసాః ప్రోక్తాః మయా దేవి ద్వితీయగణసంభవాః ॥"

తృతీయగణన్యాసాః :-

"సౌభాగ్యవర్ధన్యాస స్తత స్సంమోహనాభిధః ।
అథ సంహారకో న్యాస స్తతో వాగ్దేవతాత్మకః ॥

సృష్టిన్యాస స్థి స్తతన్యాసః పంచావయవసంయుతః ।
పంచావృత్త్యాఖ్యన్యాసశ్చ తతో గోళనసంజ్ఞకః ॥

తతశ్చ న్యాస షోడశమూలవిద్యాభిధః ప్రియే ।
సప్తవింశతి రహస్యనామాన్యాస స్తతః పరమ్ ॥

అనుత్తరగురూణాం చ పంక్తే ర్న్యాస స్సమీరితః ।
చరణద్వయన్యాసశ్చ స్వపారంపర్యనామకః ॥

తతః ప్రోక్తః షడాధారవిద్యాన్యాసశ్చ మత్ప్రియే ।
తత షడ్దర్శన్యన్యాసః శ్రీమహాపాదుకాభిధః ॥

న్యాసః ప్రోక్త స్తథా చాత్మపాదుకాన్యాససంజ్ఞకః ।
న్యాసాః ప్రోక్తాః మయా దేవి తృతీయగణసంభవాః ॥

మాతృకాన్యాస మారభ్య స్వాత్మనః పాదుకాంతికా ।
ఏకాశీతి రిమే న్యాసా న్యాసఖండే మయేరితాః ॥

అగమోక్తేన మార్గేణ న్యాసాన్నిత్యం కరోతి యః ।
దేవతాభావ మాప్నోతి మంత్రసిద్ధిః ప్రజాయతే ॥

న్యాసానాం ప్రచురత్వేన ఫలానామపి భూరితా ।
ఉక్తన్యాసా నహి త్యాజ్యాః కామతస్త్వధికం చరేత్ ॥

ఈ విధముగా, ప్రథమగణన్యాసాంతర్గతమైన మాతృకా న్యాసము మొదలుకొని చక్రేశ్వరీన్యాసమువరకు గల న్యాస సంఖ్య ముప్పది యెనిమిది; ద్వితీయగణన్యాసాంతర్భూతములైన కామరతి న్యాసము నుండి శోభాన్యాసాంతముగల న్యాసములు ఇరువది రెండు; తృతీయ గణన్యాసమందంత ర్భూతమయిన సౌభాగ్యవర్ధనన్యాసము నుండి ఆత్మపాదుకాన్యాసాంతముగల సంఖ్య ఇరువది యొకటి. ఈ రీతిగ గణన్యాసత్రయము ఏ కాశీతిన్యాసఘటితమని తెలియ నగును. ఆగమశాస్త్రోక్త విధానముతో ఈ యెనుబది ఒక్క న్యాసములను ప్రతిదినము అనుష్ఠించు సాధకుడు దేవతాభావమును

పొందును; మంత్రసిద్ధుడగును. కావున, ఈ న్యాసము లెన్నడు నుపేక్షణీయములు కావు, ఆదరణీయములని తంత్రసార వచనముల వలన స్పష్టమగుచున్నది. ఇంతేగాక, శ్రీదేవీరశ్మి మాలాన్యాసమని, మఱీ యొక న్యాసమును గూడ చెప్పుదురు. అపుడు న్యాససంఖ్య ఆశీతి ద్వయమగును.

వామకేశ్వరతంత్రమందు మాత్రము నలుబది నాలుగు న్యాసములు వర్ణితములు.

షోఢాన్యాసము అవయషట్కముతో నుండును. అనంతరము అణిమాదిన్యాసములు పదునొకండు; అటు పిమ్మట బాహ్యాంతరము లైన చక్రేశ్వరీన్యాసములు రెండు. మూలదేవ్యాది న్యాసములు పదునొకండు; కరశుద్ధిన్యాసము; షడవయవయుక్త చతురానన న్యాసములు; వాగ్దేవీన్యాస చతుష్టయము. నవయోని విద్యాన్యాస ములు రెండు; మరల కరశుద్ధ్యాది న్యాసత్రయము; శ్రీకంఠాది న్యాసమొకటి; మరల వాగ్దేవీన్యాస చతుష్టయము; అగ్నిచక్రాదిన్యాస తత్త్వన్యాస పరాన్యాసత్రయము. ఈ రీతిగ మొత్తము కలుపుకొని నలుబది నాలుగు న్యాసములగుచున్నవి. శ్రీవిద్యాపద్ధతికారులచేత వ్రాయబడిన న్యాసములు మేరుతంత్ర, జ్ఞానార్ణవ, దక్షిణామూర్తి సంహితా, వామకేశ్వర, కులార్ణవాది తంత్రశాస్త్రమూలకములేయని గ్రహింపవలెను. ఏ న్యాసమునకైనను మూలము లభింపకయున్న, తంత్రాంతరమందు మూలమునే అన్వేషింపనగును.

శ్రీ క్రమప్రమేయ సంగ్రహము

శ్రీ క్రమప్రమేయ సంగ్రహము బ్రహ్మాండపురాణమున ఈ విధముగా సంగ్రథితమైయున్నది.

"షోఢాన్యాసాదయో న్యాసా న్యాసఖండే సమీరితాః ।
అంతర్యాగక్రమశ్చైవ బహిర్యాగక్రమ స్తథా ॥

మహాయాగక్రమశ్చైవ పూజాఖండే ప్రకీర్తితః ।
పురశ్చరణఖండేతు జపలక్షణ మీరితమ్ ॥

హోమఖండే త్వయాప్రోక్తో హోమద్రవ్యవిధిక్రమః ।
చక్రరాజస విద్యాయాః శ్రీదేవ్యా దేశకాత్మనోః ॥

రహస్యఖండే తాదాత్మ్యం పరస్పర ముదీరితం ।
స్తోత్రఖండే బహువిధాః స్తుతయః పరికీర్తితాః ॥"

న్యాసఖండమునందు షోఢాన్యాసాదులు, పూజాఖండమందు అంతర్యాగ, బహిర్యాగ, మహాయాగక్రమము, పురశ్చరణఖండమున జపలక్షణము, హోమఖండమునందు హోమద్రవ్య విధి క్రమము, రహస్యఖండమునందు శ్రీచక్ర, శ్రీవిద్యా, శ్రీదేవీ, దేశిక, సాధకులకు గల పరస్పర తాదాత్మ్యము, స్తోత్రఖండములో బహువిధములైన స్తుతులు పరికీర్తితములని భావము. అంతర్యాగ–బహిర్యాగ క్రమము ఈ విధముగా భావనీయము.

"శృణు దేవి ప్రవక్ష్యామి యజనం చాంతరం మహత్ ।
మూలాది బ్రహ్మరంధ్రాంతం బిసతంతుతనీయసమ్ ॥

ధ్యాయే న్మనో యథా దేవి నిశ్చలం జాయతే తధా ।
సమాధి ర్జాయతే తంత్ర సంజ్ఞాద్వయవిజృంభితమ్ ॥”

అను జ్ఞానార్ణవ వచనానుసారము మూలాధారమునుండి షోడశాంతము తేజస్తంతువిభావము గాని మానసదేవీ పూజగాని అంతర్యాగ మనబడును. పాత్రాసాదనము మొదలుకొని శాంతి స్తవాంతము చేయబడు పూజాకలాపమునకు బహిర్యాగమని వ్యవహారము. పరా, అపరా, పరాపరా భేదముతో పూజత్రిథా విభక్తము. ద్వైతభావసామాన్యా భావమందు పరాపూజ, అద్వైత భావసామాన్యాభావమందు అపరాపూజ, ద్వైతలయాభ్యాసదశలో పరాపరపూజ ప్రవృత్తమగునని తంత్రశాస్త్ర సంప్రదాయము. మంత్ర, దేవతాధ్యాన, జపహోమాదులు క్రియారూపము లగుటవలన అవృత్తి లక్షణమైన అభ్యాసము సంభావ్యము. ముఖము ద్రాదికళా పరి కల్పనము ముఖ్యధ్యానము కాజాలదు. కాని శక్తి సమావేశము వలన కలుగు సామరస్యము ముఖ్యధ్యానమనబడును. బ్రహ్మాత్మైక్యము సామరస్యపదముచే వివక్షితము. బ్రహ్మయందు కన్పించు నిఖిల శక్తులలో జగద్వ్యాపారము తక్క మిగిలినవి ప్రత్యగాత్మయగు జీవుని యందును విద్యమానములు. కాని, అవిద్యావశమున శక్తులు తిరోహితములైయున్నవి. వేరొక ఉపాయముచేత స్వనిష్ఠశక్తుల యొక్క యుల్లాసమువలన జీవుడును బ్రహ్మయే యగును. వాచక, ఉపాంశు, మానసభేదముచేత జపము త్రివిధము. ‘జపమానసే’ అను ధాత్వర్థము ననుసరించి మానసజపమే ముఖ్యమనియు, మిగిలినవి రెండును గౌణములనియు గ్రహింపనగును. ఆ మానస జపము ఇంద్రియనిరోధమువలన దహరాకాశమున సంసర్పణము

పొందు నాదానుసంధానరూపమని యెరుంగనగును. సర్వవర్ణములకు ప్రకృతిభూతమైన నాదాను సంధానము చేయుట చేత యుగపత్తుగానే సర్వమంత్రసిద్ధి కలుగును. ప్రపంచ వికల్పనములను ఆత్మయందు ప్రవిలాపనము చేయుటయే హోమమని భావింపనగును. ఆత్మ యందు మనోవృత్తులను విలాపనము చేయునదగుట చేత బాహ్య హోమముగూడ హోమమేయని తెలియవలయును. ఇట విస్తారముగా చెప్పవలసిన యర్థము గురుముఖము ద్వారా అవగంతవ్యము.

శ్రీవిద్య ఆమ్నాయపంచఘటితమై యొప్పుచున్న విషయము ఈ క్రింది వచనముల వలన విదితమగును.

"సద్యోజాతముఖోద్భూతాః పూర్వామ్నా యస్య దేవతాః ।
వామదేవముఖోద్భూతా దక్షిణామ్నాయ దేవతాః ॥

అఘోరముఖసంభూతాః పశ్చిమామ్నాయదేవతాః ।
ముఖాత్తత్పురుషాజ్ఞాతా ఉత్తరామ్నాయ దేవతాః ॥

ఈశానముఖసంభూతా ఊర్ధ్వామ్నాయస్య దేవతాః ।
అనుత్తరా పరాంబా సా శ్రీమత్త్రిపురసుందరీ ॥

షడామ్నాయమంత్రములు పరమార్థసారభూతములు; తన్మంత్రాధిదేవతలు సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానులని పై వచనముల వలన నవగతమగును.

"శుద్ధవిద్యా చ బాలా చ ద్వాదశార్ధా మతంగినీ" అనుచు రుద్రయామళ తంత్రమందు షడామ్నాయమంత్ర విభాగము ప్రపంచితము. గురుత్రయమునుండి ఆత్మపాదుకవఱకు గల

అమ్నాయమంత్రమునకు ఋష్యాదిన్యాస, ధ్యానాదులు ఈ గ్రంథము నందలి ఆమ్నాయమందారములో యథాశాస్త్రముగా ప్రదర్శితము. మంత్రోద్ధార విషయములో తంత్రగ్రంథములందు వైషమ్యము కన్పట్టుచున్నది.

"తంత్రాణాం బహురూపత్వాత్కర్తవ్యం గురుసమ్మతమ్" అను వచనము చేత, తంత్రములు బహురూపములగుటవలన గురు సంప్రదాయసంమతముగా అనుష్ఠేయమని గ్రహింపవలెను.

ఋషిన్యాసాదికము

"అవిదిత్వా ఋషిచ్ఛందోదైవతం యోగమేవ వా ।
యోఽధ్యాపయేజ్జపేద్వాఽపిపాపీయాన్ భవతిద్ధ్రువం ॥"

అను 'బృహద్దేవతా' వచానానుసారము ఋషి చ్ఛందో దైవతజ్ఞాన రహితముగ మంత్రజపానుష్ఠానము చేయు సాధకుడు పాపాత్ము డగునని స్పష్టమగుచున్నది. కావున, ఋషిచ్ఛందో దైవతజ్ఞానము ఉపాదేయ మగుటవలన, తంత్రసారమునందు ఋషిన్యాసాదిక వివరణము తత్తత్ స్థానవివేచనము ఈ రీతిగా చేయబడినది.

"ఋషిచ్ఛందోదైవితాని న్యసేన్మం త్రస్య మంత్రవిత్ ।
ఆత్మనో మూర్ధ్ని వదనే హృదయే చ యథాక్రమాత్ ॥

బీజం శక్తి న్యసే ద్దక్షవామయో స్తనయోరపి ।
కీలో మధ్యేఽ వినాభావ స్స్వవాంఛావినియోగవాన్ ॥

నర్వేషా మేవ మంత్రాణాం ఏష సాధారణః క్రమః ।

ఆదా వృష్యాదివిన్యాసం కరన్యాస మతఃపరం ।
అంగన్యాసం న్యసేత్పశ్చాదేష సాధారణో విధిః ॥

పంచైవ యస్య మంత్రస్య భవంత్యంగాని మంత్రిణః ।
సర్వేష్వపి చ మంత్రేషు నేత్రలోపో విధీయతే ॥

ముద్రాః ప్రదర్శ్య విధివద్ధ్యాయే న్మంత్రస్య దేవతాం ।
జపారంభే మనూనాం హి సామాన్యేయం ప్రకల్పనా ॥"

ఋషి, చ్ఛందోదైవతన్యాసములు క్రమముగా శిరస్సు, వదనము, హృదయము-వీటియందు చేయవలయును; దక్ష, వామస్తనములందు బీజశక్తిన్యాసములు చేయవలెను; మధ్యభాగమున కీలకము న్యసింపవలయును; ఋషిన్యాస, కరన్యాస, అంగన్యాసములను క్రమముగా చేయవలయును. కొన్ని మంత్రములు పంచాంగ ఘటితములై యుండును. తాదృశస్థలమునందు నేత్రన్యాసము లోపించునని తెలియవలెను. అంగన్యాసము తరువాత ముద్రలను ప్రదర్శించవలెనని భావము.

బీజశబ్దముచేత మంత్రమును, తదధిదైవతమునకుగల అవినాభావసంబంధము ప్రతిపాదింపబడినది. శక్తి శబ్దముచేత మంత్ర దేవతాస్వరూపము చెప్పబడినది. కీలకమువలన, బీజ శక్తులకు విక్షేపాభావము కలుగును.

షడామ్నాయములు పరమార్థసారభూతములని పూర్వము చెప్పబడినది. ఆమ్నాయ శబ్దము 'వేద' మను నర్థమునందే ప్రసిద్ధ మైనను, ఆమ్నాయసార ప్రతిపాదకములగుటవలన ఇట షడామ్నాయ మంత్రములకు ఆమ్నాయత్వము సుసంగతము. వేదసారభూతము లగుటవలన తంత్రములకు ప్రామాణ్యము సిద్ధించును. సర్వ వేదాంతములకు అద్వయబ్రహ్మయందే తాత్పర్యమగుట...

తదనుసారులైన అమ్నాయములకు గూడ సచ్చిదానందబ్రహ్మమే తాత్పర్యగత్యా ప్రధాన విషయమని గ్రహింపవలయును.

ఆమ్నాయములు ఋగ్యజుస్సామాథర్వణాత్మకములనుచు తంత్రసారమునందు వివరింపబడినది.

"ఋగామ్నాయమయంతత్ర పూర్వద్వారం ప్రకీర్తితం ।
ఊర్మిణీ నామ విఖ్యాతా ఋగామ్నాయాధిదేవతా ॥

తథైవ దక్షిణం ద్వారం యజురామ్నాయరూపకం ।
భోగినీ నామ సా దేవీ దక్షిణామ్నాయ దేవతా ॥

సామవేదమయం చాత్ర పశ్చిమద్వార మీరితం ।
కుబ్జికాఖ్యా మహాదేవి పశ్చిమద్వారదేవతా ॥

అథర్వణమయం తద్వ దుత్తరామ్నాయ మీరితం ।
కాళికాఖ్యా మహాదేవీ ఉత్తరద్వారదేవతా ॥

చతుర్వేదమయ స్సాక్షాదూర్ధ్వామ్నాయ స్సమీరితః ।
ఊర్ధ్వామ్నాయస్య సంప్రోక్తా దేవతా చండభైరవీ ॥

పూర్వశ్చ పశ్చిమశ్చైవ దక్షిణశ్చోత్తర స్తథా ।
ఊర్ధ్వామ్నాయశ్చ పంచైతే మోక్షమార్గాః ప్రకీర్తితాః ॥

ఊర్ధ్వత్వాత్సర్వ ధర్మాణామూర్ధ్వామ్నాయః ప్రశస్యతే ।
ఊర్ధ్వామ్నాయం విజానీయాత్ సాక్షాన్మోక్షైకసాధనమ్ ॥

పూర్వామ్నాయః సృష్టిరూపః స్థితిరూపశ్చ దక్షిణః ।
సంహారః పశ్చిమో దేవి తిరోధాన స్తథోత్తరః ॥

ఊర్ధ్వామ్నాయ స్తతో దేవి తథాఽనుగ్రహరూపకః ।
అనుత్తరా పరాంబా సా శ్రీమత్త్రిపురసుందరీః ॥"

ఋగామ్నాయమయము పూర్వామ్నాయ ద్వారము, తదధి దేవత ఊర్మిణి. దక్షిణామ్నాయ ద్వారము యజురామ్నాయరూపము, తదధి దేవత భోగిని, పశ్చిమామ్నాయము సామవేదమయము తదధిష్ఠానదేవత కుబ్జిక. ఉత్తరామ్నాయము అథర్వణమయము, తదధిదేవత కాళిక, ఊర్ధ్వామ్నాయము చతుర్వేదమయము, అధి దేవత చండభైరవి, పూర్వ, దక్షిణ, పశ్చిమ, ఉత్తర, ఊర్ధ్వా మ్నాయములైదును మోక్షమార్గములుగ ప్రస్తుతింపబడినవి. సర్వ ధర్మములకు ఊర్ధ్వమగుటవలన, ఊర్ధ్వామ్నాయము ప్రశస్తము. సాక్షాత్తు మోక్షైకసాధనముగ ఊర్ధ్వామ్నాయమును తెలియనగును. ఈ అమ్నాయపంచకము క్రమముగా సృష్టి, స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహరూపమైనది యని, అనుత్తరాపరాంబ శ్రీత్రిపురసుందరి యనియు గ్రహించవలెనని భావము.

"ఋచాం ప్రాచీ దిగుచ్యతే
దక్షిణా మాహు ర్యజుషా మపారామ్ ।
అథర్వణా మంగిరసాం ప్రతీచి
సామ్నా ముదీచీ మహతీ దిగుచ్యతే ॥"

అను శ్రుతివచన ప్రామాణ్యమువలనను ఈ విషయము ప్రస్ఫుట మగుచున్నది.

శ్రుత్యనుప్రాణితమైన స్మృతివచనమువలనను ఈ విషయము స్పష్టమగును.

"ఋక్పూర్వం దక్షిణం పశ్చా ద్యజుర్వేద ఇతీర్యతే ।
పశ్చిమో౽ థర్వరుణో వేదః కౌబేర స్సామవేదకః ॥"

ఋగాదిశబ్దములు తత్తద్వేదాధిష్ఠాతృ దేవతాపరములు. శుద్ధ విద్య, బాలా, మతంగిన్యాదిదేవతలు, ఋగ్వేదాధిష్ఠాన దైతములు; సౌభాగ్యవిద్యాదులు యజుర్వేదాధిష్ఠాన దేవతలు లోపాముద్రాద్రులు, సామవేదాధిష్ఠానదేవతలు, తురీయాంబాదులు అథర్వణవేదాధి దేవతలు. ఈ విధముగా ఆయా దేవతలు తత్తద్దిక్స్థిత వేద శబ్దములచే నభిహితములగుదురు.

"అగ్నిర్దేవతా వాతో దేవతా సూర్యో దేవతా ।
చంద్రమా దేవతా వసవో దేవతా రుద్రా దేవతా ।
౽౽దిత్యా దేవతా మరుతో దేవతా వరుణో దేవతా ॥"

ఇత్యాది శ్రుతివచనములవలన శుద్ధవిద్యాదు లుపలక్షితములగును.

"సదా౽౽సంపూర్ణః స్వాత్మైవ పరదేవతాలలితా ।"

సదా౽౽నందపూర్ణమైన స్వాత్మయే పరదేవతయగు లలిత యని భావము. లోకాతిశాయి సౌందర్యముతో నత్యంతము శోభించును గాన, పరాదేవికి లలితానామము అన్వర్థము. పరదేవతా శబ్దముచేత చిద్రూపత్వము చెప్పబడును. ఉపాస్యదైవము, ఉపాసకుడు - వీరిరువురుకు నుపాధిభేదమువలన ఏకత్వము ఉపపన్నము కాదు, అంతఃకరణము ఉపాసకునికి ఉపాధి. సత్త్వ, చిత్త్వ, ఆనందత్వములు లలితా పరాభట్టారికకు ఉపాధులు, సచ్చిదానందాత్మికయగు శ్రీలలితా దేవి ఉపాస్యురాలు. ఉపాస్యయగు పరాదేవికి గూడ అధిష్ఠానము బ్రహ్మయే. సచ్చిదానందరూప ధర్మత్రయము అపరిచ్ఛిన్నము

లయ్యును, పరిచ్ఛిన్నములవలె భాసించును. ఉపాసకుడు సాక్షాత్తు లలిత కాజాలడు. కనుకనే 'స్వాత్మైవ పరదేవతా లలితా' యని చెప్పబడినది. స్వాత్మ సర్వాంతర్యామి స్వరూపిణియగు లలితయని యర్థము. ఉపాధి నిరాసమువలననే ఉపాస్య, ఉపాసకులకు ఏకత్వము సంగతమగును.

'స్వాత్మైవ దేవతా ప్రోక్తా లలితా విశ్వవిగ్రహా ।'
యనుచు తంత్రరాజము 'స్వాత్మయే లలితాదేవి' యని చెప్పుచున్నది.

శ్రీచక్రమందలి నాలుగు ద్వారములు చతుర్వేదరూపములు. ద్వారప్రవేశమువలననే పరదేవతాసాక్షాత్కారము కలుగును. కావున, చతుర్వేదసారభూతములైన ఆమ్నాయమంత్రోపాసనాదులవలననే పరదేవతా సాక్షాత్కారము సిద్ధించును.

'తత్త్వమస్యాదివాక్యాని ఆమ్నాయేషుహి యోజయేత్' అను తంత్రసారవచనమువలన, ద్వారప్రవేశమనగా, వేదాంతవాక్యానుసంధానరూపమని గ్రహించవలెను. పుణ్యపరిపాకాతిశయమువలన, ఉపాసనము విద్యగా రూపొందునని పూర్వము చెప్పబడిన విషయమిట అనుసంధేయము.

'ఈశ్వర ప్రణిధానాద్వా'

అనుచు యోగసూత్రములో తజ్జప, తదర్థభావనము చేసిన, బ్రహ్మాత్మైక్యజ్ఞానము సిద్ధించునని ప్రపంచితము. ఉపాసనము ప్రణిధానరూపము.

"అపి చ సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యాం ।"

అనుచు శ్రీబాదరాయణులు బ్రహ్మసూత్రములలో పై యంశమున
స్పష్టము చేసియున్నారు.

శ్రీ శంకరభగవత్పాదులు తమ భాష్యములో

"అపిచైవ మాత్మానం నిరస్త సమస్త ప్రపంచ మవ్యక్తం సంరాధనకాలే పశ్యన్తి యోగినః। సంరాధనం చ భక్తి ధ్యాన ప్రణిధానాద్యనుష్ఠానమ్"

అని వివరించినారు. యోగనిష్ఠులు నిరస్తసమస్త ప్రపంచము, అవ్యక్తమునైన ఆత్మను సంరాధనకాలములో దర్శింతురు. సంరాధన మనగా భక్తి, ధ్యాన, ప్రణిధానాదులతో గల రత్నప్రభాకారుడు ప్రణిధానశబ్దమును వ్యుత్పత్తి పుర స్సరముగా ఇట్లు వివరించెదను –

"భక్తిధ్యానాభ్యాం ప్రత్యగాత్మన శ్చిత్తేన ప్రకర్షణ।
నిధానం ప్రణిధానం జపనమస్కారాదిశబ్దార్థః ॥"

భక్తి, ధ్యానములచేత ప్రత్యగాత్మ చిత్తమున విశేషముగా మనస్సును నిలుపుట 'ప్రణిధాన' మని భావము.

ఉపాసనము బ్రహ్మాత్మైక్య విజ్ఞానోత్పాదక మని వార్తికసార వచనములవలన అవగతమగును.

"ఉపాసనం తు యత్కించిద్విద్యాప్రకరణే శ్రుతం।
తదప్యైశాత్మ విజ్ఞానయోగ్యత్వాయైవ కల్ప్యతే ॥
తదప్యైకాగ్ర్యజననా ద్బ్రహ్మలోకాప్తితోఽథవా।
జ్ఞాన ఏవోపాసనాని పర్యవస్యన్తి సర్వథా ॥"

విద్యాప్రకరణమందు చెప్పబడిన ఉపాసనము బ్రహ్మాత్మైక్య విజ్ఞాన యోగ్యమగును. ఈ విధముగా, ఉపాసనవలన చిత్తైకాగ్రత లబ్ధమై బ్రహ్మలోకావాప్తి సిద్ధించును; ఉపాసనలన్నియు బ్రహ్మాత్మైక్య జ్ఞానమునందే పర్యవసన్నములని భావము.

కాగా, శ్రుత్యనుప్రాణితమైన యుపాసనము అద్వయబ్రహ్మ సాక్షాత్కారహేతువని సిద్ధమైనది. బ్రహ్మవిద్యా సంపాదకమైన శ్రీవిద్య మహామహిమోపేతము. శ్రీవిద్యా ప్రతిపాదిత యగు పరాదేవి "సా హి శ్రీరమృతా సతామ్" అను శ్రుతిచే వర్ణింపబడిన వేదస్వరూపిణియే యని సంప్రదాయవేత్తల నిశ్చయము. ఉపాసనాద్వారమున ఊర్ధ్వ భూమికల నధిరోహించిన సాధకుడు పునః అధోభూమికలకు చేరడనుచు శివగీతలో ప్రస్ఫుటముగా చెప్పబడినది.

"ఉపాసకో న యాత్యేవ యస్మాత్పునరధోగతిం ।
ఉపాసనరతో భూత్వా తస్మాదా స్వసుఖీ భవ ॥"

ఉత్తమోపాసకుడు ఎన్నడు అధోగతిని పొందనేరడు. కావున ఉపాసనయందు బద్ధమనస్కుడనై ఊర్ధ్వభూమికల నధిరోహించి సుఖముగా నుండుమని భావము.



ఆమ్నాయమంత్రమునకు ఋష్యాదిన్యాస, ధ్యానాదులు ఈ గ్రంథము నందలి ఆమ్నాయమందారములో యథాశాస్త్రముగా ప్రదర్శితము. మంత్రోద్ధార విషయములో తంత్రగ్రంథములందు వైషమ్యము కన్పట్టుచున్నది.

"తంత్రాణాం బహురూపత్వాత్కర్తవ్యం గురుసమ్మతమ్" అను వచనము చేత, తంత్రములు బహురూపములగుటవలన గురు సంప్రదాయసంమతముగా అనుష్ఠేయమని గ్రహింపవలెను.

ఋషిన్యాసాదికము

"అవిదిత్వా ఋషిచ్ఛందోదైవతం యోగమేవ వా ।
యోఽధ్యాపయేజ్జపేద్వాఽపిపాపీయాన్ భవతిధ్రువం ॥"

అను 'బృహద్దేవతా' వచనానుసారము ఋషి ఛ్ఛందో దైవతజ్ఞాన రహితముగ మంత్రజపానుష్ఠానము చేయు సాధకుడు పాపాత్ము డగునని స్పష్టమగుచున్నది. కావున, ఋషిచ్ఛందో దైవతజ్ఞానము ఉపాదేయ మగుటవలన, తంత్రసారమునందు ఋషిన్యాసాదిక వివరణము తత్తత్ స్థానవివేచనము ఈ రీతిగా చేయబడినది.

"ఋషిచ్ఛందోదైవితాని న్యసేన్మం త్రస్య మంత్రవిత్ ।
ఆత్మనో మూర్ధ్ని వదనే హృదయే చ యథాక్రమాత్ ॥

బీజం శక్తి న్యసే ద్దక్షవామయో స్త్సనయోరపి ।
కీలో మధ్యేఽవినాభావ స్స్వవాంఛావినియోగవాన్ ॥

నర్వేషా మేవ మంత్రాణాం ఏష సాధారణః క్రమః ।

ఆదా వృష్యాదివిన్యాసం కరన్యాస మతఃపరం ।
అంగన్యాసం న్యసేత్పశ్చాదేష సాధారణో విధిః ॥

పంచైవ యస్య మంత్రస్య భవంత్యంగాని మంత్రిణః ।
సర్వేష్వపి చ మంత్రేషు నేత్రలోపో విధీయతే ॥

ముద్రాః ప్రదర్శ్య విధివద్ధ్యాయే న్మంత్రస్య దేవతాం ।
జపారంభే మనూనాం హి సామాన్యేయం ప్రకల్పనా ॥"

ఋషి, చ్ఛందోదైవతన్యాసములు క్రమముగా శిరస్సు, వదనము, హృదయము–వీటియందు చేయవలయును; దక్ష, వామస్తనములందు బీజశక్తిన్యాసములు చేయవలెను; మధ్యభాగమున కీలకము న్యసింపవలయును; ఋషిన్యాస, కరన్యాస, అంగన్యాసము లను క్రమముగా చేయవలయును. కొన్ని మంత్రములు పంచాంగ ఘటితములై యుండును. తాదృశస్థలమునందు నేత్రన్యాసము లోపించునని తెలియవలెను. అంగన్యాసము తరువాత ముద్రలను ప్రదర్శించవలెనని భావము.

బీజశబ్దముచేత మంత్రమును, తదధిదైవతమునకుగల అవినాభావసంబంధము ప్రతిపాదింపబడినది. శక్తి శబ్దముచేత మంత్ర దేవతాస్వరూపము చెప్పబడినది. కీలకమువలన, బీజ శక్తులకు విక్షేపాభావము కలుగును.

షడామ్నాయములు పరమార్థసారభూతములని పూర్వము చెప్పబడినది. ఆమ్నాయ శబ్దము 'వేద' మను నర్థమునందే ప్రసిద్ధ మైనను, ఆమ్నాయసార ప్రతిపాదకములగుటవలన ఇట షడామ్నాయ మంత్రములకు ఆమ్నాయత్వము సుసంగతము. వేదసారభూతము లగుటవలన తంత్రములకు ప్రామాణ్యము సిద్ధించును. సర్వ వేదాంతములకు అద్వయబ్రహ్మయందే తాత్పర్యమగుట...

తదనుసారులైన అమ్నాయములకు గూడ సచ్చిదానందబ్రహ్మయే తాత్పర్యగత్యా ప్రధాన విషయమని గ్రహింపవలయును.

ఆమ్నాయములు ఋగ్యజుస్సామాథర్వణాత్మకములనుచు తంత్రసారమునందు వివరింపబడినది.

"ఋగామ్నాయమయంతత్ర పూర్వద్వారం ప్రకీర్తితం ।
ఊర్మిణీ నామ విఖ్యాతా ఋగామ్నాయాధిదేవతా ॥

తథైవ దక్షిణం ద్వారం యజురామ్నాయరూపకం ।
భోగినీ నామ సా దేవీ దక్షిణామ్నాయ దేవతా ॥

సామవేదమయం చాత్ర పశ్చిమద్వార మీరితం ।
కుబ్జికాఖ్యా మహాదేవి పశ్చిమద్వారదేవతా ॥

అథర్వణమయం తద్వ దుత్తరామ్నాయ మీరితం ।
కాళికాఖ్యా మహాదేవీ ఉత్తరద్వారదేవతా ॥

చతుర్వేదమయ స్సాక్షాదూర్ధ్వామ్నాయ స్సమీరితః ।
ఊర్ధ్వామ్నాయస్య సంప్రోక్తా దేవతా చండభైరవీ ॥

పూర్వశ్చ పశ్చిమశ్చైవ దక్షిణశ్చోత్తర స్తథా ।
ఊర్ధ్వామ్నాయశ్చ పంచైతే మోక్షమార్గాః ప్రకీర్తితాః ॥

ఊర్ధ్వత్వాత్సర్వ ధర్మాణామూర్ధ్వామ్నాయః ప్రశస్యతే ।
ఊర్ధ్వామ్నాయం విజానీయాత్ సాక్షాన్మోక్షైకసాధనమ్ ॥

పూర్వామ్నాయః సృష్టిరూపః స్థితిరూపశ్చ దక్షిణః ।
సంహారః పశ్చిమో దేవి తిరోధాన స్తథోత్తరః ॥

ఊర్ధ్వామ్నాయ స్తతో దేవి తథాఽనుగ్రహరూపకః ।
అనుత్తరా పరాంబా సా శ్రీమత్రిపురసుందరీః ॥"

ఋగామ్నాయమయము పూర్వామ్నాయ ద్వారము, తదధి దేవత ఊర్మిణి. దక్షిణామ్నాయ ద్వారము యజురామ్నాయరూపము, తదధి దేవత భోగిని, పశ్చిమామ్నాయము సామవేదమయము తదధిష్ఠానదేవత కుబ్జిక. ఉత్తరామ్నాయము అథర్వణమయము, తదధిదేవత కాళిక, ఊర్ధ్వామ్నాయము చతుర్వేదమయము, అధి దేవత చండభైరవి, పూర్వ, దక్షిణ, పశ్చిమ, ఉత్తర, ఊర్ధ్వా మ్నాయములైదును మోక్షమార్గములుగ ప్రస్తుతింపబడినవి. సర్వ ధర్మములకు ఊర్ధ్వమగుటవలన, ఊర్ధ్వామ్నాయము ప్రశస్తము. సాక్షాత్తు మోక్షైకసాధనముగ ఊర్ధ్వామ్నాయమును తెలియనగును. ఈ అమ్నాయపంచకము క్రమముగా సృష్టి, స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహరూపమైనది యని, అనుత్తరాపరాంబ శ్రీత్రిపురసుందరి యనియు గ్రహించవలెనని భావము.

"ఋచాం ప్రాచీ దిగుచ్యతే
దక్షిణా మాహు ర్యజుషా మపారామ్ ।
అథర్వణా మంగిరసాం ప్రతీచి
సామ్నా ముదీచీ మహతీ దిగుచ్యతే ॥"

అను శ్రుతివచన ప్రామాణ్యమువలనను ఈ విషయము ప్రస్ఫుట మగుచున్నది.

శ్రుత్యనుప్రాణితమైన స్మృతివచనమువలనను ఈ విషయము స్పష్టమగును.

"ఋక్పూర్వం దక్షిణం పశ్చా ద్యజుర్వేద ఇతీర్యతే ।
పశ్చిమోఽథర్వరుణో వేదః కౌబేర స్సామవేదకః ॥"

ఋగాదిశబ్దములు తత్తద్వేదాధిష్ఠాతృ దేవతాపరములు. శుద్ధ విద్య, బాలా, మతంగిన్యాదిదేవతలు, ఋగ్వేదాధిష్ఠాన దైతములు; సౌభాగ్యవిద్యాదులు యజుర్వేదాధిష్ఠాన దేవతలు లోపాముద్రాద్రులు, సామవేదాధిష్ఠానదేవతలు, తురీయాంబాదులు అథర్వణవేదాధి దేవతలు. ఈ విధముగా ఆయా దేవతలు తత్తద్దిక్స్థిత వేద శబ్దములచే నభిహితములగుదురు.

"అగ్నిర్దేవతా వాతో దేవతా సూర్యో దేవతా ।
చంద్రమా దేవతా వసవో దేవతా రుద్రా దేవతా ।
ఽఽదిత్యా దేవతా మరుతో దేవతా వరుణో దేవతా ॥"

ఇత్యాది శ్రుతివచనములవలన శుద్ధవిద్యాదు లుపలక్షితములగును.

"సదాఽఽసంపూర్ణః స్వాత్మైవ పరదేవతాలలితా ।"

సదాఽఽనందపూర్ణమైన స్వాత్మయే పరదేవతయగు లలిత యని భావము. లోకాతిశాయి సౌందర్యముతో నత్యంతము శోభించును గాన, పరాదేవికి లలితానామము అన్వర్థము. పరదేవతా శబ్దముచేత చిద్రూపత్వము చెప్పబడును. ఉపాస్యదైవము, ఉపాసకుడు - వీరిరువురుకు నుపాధిభేదమువలన ఏకత్వము ఉపపన్నము కాదు, అంతఃకరణము ఉపాసకునికి ఉపాధి. సత్త్వ, చిత్త్వ, ఆనందత్వములు లలితా పరాభట్టారికకు ఉపాధులు, సచ్చిదానందాత్మికయగు శ్రీలలితా దేవి ఉపాస్యురాలు. ఉపాస్యయగు పరాదేవికి గూడ అధిష్ఠానము బ్రహ్మయే. సచ్చిదానందరూప ధర్మత్రయము అపరిచ్ఛిన్నము

